క్లుప్తంగా

మృతుడి కళ్లు దానం

చిలుకూరు : మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన సుంకరి సూరయ్య కుమారుడు సుంకరి వెంకటేష్(42) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో శ్రీ షీర్డీ సాయి ఉచిత నేత్రదాన సేవా సమితి రామాపురం ఆధ్వర్యంలో మృతుడి కళ్లను హైదరాబాద్‌లోని వాసన్ ఐ బ్యాంక్‌కు కుటుంబసభ్యులు దానం చేశారు. ఈ సందర్భంగా వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ జానీ మృతుడి నేత్రాలను సేకరించి వైద్యశాలకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షురాలు పాయిలీ శైలజ, నిగిడాల సావిత్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రాంగ్ రూట్స్ మూసివేత

మోతె : మండలంలో ఖమ్మం- సూర్యాపేట జాతీయ రహదారిలో రాంగ్ రూట్ ప్రదేశాలను ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు మోతె ఎస్ఐ నాగభూషణం శుక్రవారం మూయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలకు అడ్డుకట్ట వేయడంతో ప్రమాదాలు నివారించవచ్చన్నారు. వాహనదారులు అడ్డదారిలో ప్రయాణం చేసి విలువైన ప్రాణాలు కోల్పోవద్దన్నారు. టూ వీలర్స్ విధిగా హెల్మెట్, ఫోర్ వీలర్స్ సీట్ బెల్టు ధరించాలని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కోదాడలో త్యాగరాజ ఆరాధనోత్సవం


మాట్లాడుతున్న కొమరగిరి రంగారావు

కోదాడఅర్బన్ : కోదాడలో త్యాగరాజస్వామి 176వ ఆరాధనోత్సవాలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. శారదా సంగీత సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు ఎన్‌సీ రంగాచార్యులు, వారి శిష్య బృందంతో త్యాగరాజ కీర్తనల సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణానికి చెందిన కవి శ్రీరామకవచం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ కొమరగిరి రంగారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హారిక, శ్రీహర్షిత, నిఖిల్, మధువని, ఉషారాణి, కళావతి పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' క్యాంపు ఏర్పాట్ల పరిశీలన

నేరేడుచర్ల : మండలంలో ఈనెల 18వ తేదీ నుంచి చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ సీహెచ్ జయబాబు అన్నారు. పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న కంటి వెలుగు క్యాంపు ఏర్పాట్లను శుక్రవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైద్యాధికారిని డాక్టర్ నాగిని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భద్రత కల్పించాలి

మఠంపల్లి : ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామెళ్ల నవీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగ కార్మికుల నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని వారికి గుర్తింపు కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎస్కే మౌలాలి, నెహ్రూ, సైదులు, సాగర్, మహనీత్, రామయ్య, వెంకటేశ్వర్లు, జార్జి, రామారావు, సుందరయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది

నేరేడుచర్ల: రాష్ట్రంలో ప్రభుత్వ పనితీరుపై తిరుగుబాటు మొదలైందని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పతనం ఖాయమని బీజేపీ మండల అధ్యక్షుడు పార్తబోయిన విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులను మళ్లించి, ప్రశ్నిస్తే కేంద్రంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సమావేశంలో నాయకులు పగిడి శ్రీనివాస్, దిద్దకుంట్ల విజయ్‌రెడ్డి, చింతలచెరువు సతీష్, సైదులు, కిరణ్ పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడికి పంపాలి

నడిగూడెం : బడీడు పిల్లలను బడికి పంపాలని ఎంఈఓ ఎండీ.సలీం షరీఫ్ అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీరంగాపురంలో బడి బయట ఉన్న విద్యార్థుల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఇప్పటివరకు గ్రామాల్లో నిర్వహించిన సర్వేలో 6 నుంచి 18 సంవత్సరాల లోపు విద్యార్థులకు ఏడుగురిని గుర్తించినట్లు తెలిపారు. ఆయన వెంట సీఆర్పీ నందిగామ రామారావు, నాగెళ్లి నాగరాజు, లక్ష్మి తదితరులు ఉన్నారు.

'ఓజో ఫౌండేషన్' ఆధ్వర్యంలో అన్నదానం

గరిడేపల్లి : మండలంలోని సర్వారం గ్రామంలో తిరుపతమ్మ మాలధారులకు శుక్రవారం ఓజో ఫౌండేషన్ అధినేత పిల్లుట్ల రఘు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు వల్లపుదాసు జోష్, గుండు మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు


కోదాడఅర్బన్ : పెరిక భవన్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు


కోదాడఅర్బన్ : జయ పాఠశాలలో ముగ్గులను వేస్తున్న విద్యార్థినులు

కోదాడఅర్బన్ : సంక్రాంతి పండగొస్తే రంగవల్లులతో గ్రామాలు సప్తవర్ణ శోభితమవుతాయని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్యలు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శుక్రవారం కోదాడలోని పెరికభవన్‌లో పట్టణ బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కోటకొమ్ముల భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను వారు తిలకించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు నకిరికంటి జగన్‌మోహన్‌రావు, సాతులూరి హనుమంతరావు, పురుషోత్తం,రమాదేవి, రసజ్ఞరెడ్డి, అయోధ్యమ్మ, నిర్వహణ కమిటీ సభ్యులు ఉన్నారు.

చలిగంటి నర్సయ్య బ్రదర్స్ ఆధ్వర్యంలో..

31 వార్డులో చలిగంటి నర్సయ్య బ్రదర్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంపీపీ చింత కవిత, కౌన్సిలర్ కల్లూరి పద్మజలు అందజేశారు. లక్ష్మణ్, రామారావు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

పట్టణంలోని 15 వార్డులో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, సీనియర్ నాయకులు నూనె సులోచన, కనగాల వెంకటనారాయణ, వంగవీటి శ్రీనివాసరావు మహేశ్వరి, గణేష్ పాల్గొన్నారు.

జయ పాఠశాలలో..

పట్టణంలోని జయ ఒలింపియాడ్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని ప్రాంగణాన్ని రంగవల్లులతో తీర్చిదిద్దారు. కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బిజ్యోతి, పద్మ, ప్రధానోపాధ్యాయుడు వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.


కోదాడఅర్బన్ : 31వ వార్డులో విజేతకు బహుమతి అందజేస్తున్న ఎంపీపీ కవిత, కౌన్సిలర్ పద్మజ

మునగాల : తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ముగ్గులు ప్రతీకలని వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని మాధవరంలో వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలకు శుక్రవారం నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మి, వాసవీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాపర్తి మణికంఠకుమార్, చక్కా కిశోర్, అర్వపల్లి రామారాజు, శ్రీలక్ష్మి, లోకేష్, రమాదేవి, పద్మ, కళావతి పాల్గొన్నారు.

చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

నడిగూడెం : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. అనంతరం ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, ఏఎస్ఐ సుధాకర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు మేకల వీరబాబు, కాసాని వెంకటేష్, మేకల వీరేష్ పాల్గొన్నారు.


మునగాల : మాధవరంలో ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న నిర్వాహకులు

ఎస్వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

చిలుకూరు : సంక్రాంతి పండుగ, ఎన్‌టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని చిలుకూరులో ఎస్వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. శుక్రవారం పోటీలను వైస్ ఎంపీపీ జనపనేని జానకీకృష్ణారావు, సర్పంచ్ కొడారు బాబులు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. నాయకులు కొల్లు నర్సయ్య, దొడ్డా గురవయ్య, సత్యనారాయణ, శ్రీమన్‌నారాయణ, శ్రీను పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని అంత్యాతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గాలిపటాలు ఎగురవేశారు. రంగు రంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్కె మస్తాన్, ఉపాధ్యాయులు సైదులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


నడిగూడెంలో..


చిలుకూరులో ముగ్గుల పోటీలను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ జానకీకృష్ణారావు, సర్పంచ్


మఠంపల్లి : సంక్రాంతి వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఖమ్మం సభను జయప్రదం చేయాలి

● ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్


సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న బడుగుల లింగయ్యయాదవ్

కోదాడ : ఖమ్మంలో ఈ నెల 18న జరిగే బీఆర్ఎస్ సభకు కోదాడ నియోజకవర్గం నుంచి 50 వేల మంది నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి విజయవంతం చేయాలని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ కోరారు. శుక్రవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి మహాసభ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఐదు లక్షల మందితో సభ నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.

పాటల సీడీ ఆవిష్కరణ..

కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌పై గాయకుడు గోపాలకృష్ణ తయారు చేసిన పాటల సీడీని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండే మల్లయ్యయాదవ్ వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ తదితరులున్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్


మునగాలలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న క్రైస్తవ సంఘాల నాయకులు

మునగాల : క్రైస్తవుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పెనుయేలు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పెనుయేలు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బిషప్.డా.జె.సుదర్శనం శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు కమ్యూనిటీ హాళ్లు, చర్చిల నిర్మాణాలకు నిధులు, క్రిస్మస్ పండుగకు కానుకలు, విందు భోజనాలు, పాస్టర్లకు గౌరవ వేతనాలతో పాటు అన్ని వర్గాలకు వర్తించే సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎలక బిందు, జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, ఉడుం కృష్ణ, పాస్టర్లు జెజె సామ్యూల్, శ్రావణ్‌కుమార్, యేసయ్య, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం


చిలుకూరు : గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

చిలుకూరు : తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని పోలేనిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

కోదాడ : మోతె మండలానికి చెందిన పలువురు కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ చింత కవిత, శీలం సైదులు, సురేష్ బాబు, నల్లపాటి శ్రీను, కందిబండ సత్యనారాయణ, అల్తాఫ్ హుస్సేన్, సత్తిబాబు, బజ్జూరి వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

నేరేడుచర్ల : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని హుజూర్‌నగర్‌కు చెందిన జన చైతన్య ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలో చేపట్టనున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆ ట్రస్ట్ సభ్యుడు దేవిరెడ్డి నాగిరెడ్డి శుక్రవారం కోరారు. 18 నుంచి 55 సంవత్సరాల వయస్సు ఉండి యాభై కేజీల కంటే ఎక్కువ బరువున్న యువతీయువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు.

ఉప్పల కాంతారెడ్డి సేవలు చిరస్మరణీయం

● ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి


కాంతారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మునగాల : సీపీఎం సీనియర్ నాయకుడు, మునగాల మాజీ సర్పంచ్ స్వర్గీయ ఉప్పుల కాంతారెడ్డి సేవలు చిరస్మరణీయమని ఎంపీ నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మునగాలలోని కాంతారెడ్డి నివాసంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కాంతారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడారు. కాంతారెడ్డి గత ఆరు దశాబ్దాలుగా సీపీఎంలో క్రియాశీలకంగా పనిచేస్తూ ఈ ప్రాంతంలో రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషిచేశాడని తెలిపారు. గ్రామసర్పంచ్‌గా, సింగిల్‌విండో చైర్మన్‌గా, ఎత్తిపోతల పథకం చైర్మన్‌గా విధులు నిర్వర్తించాడని చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పుల జానకిరెడ్డి, భీమపంగు శంకర్, కాలె సామియేలు, కోదాటి శ్రీనివాస్, కాసర్ల వెంకట్, కాంతారెడ్డి కుటుంబసభ్యులు శ్రీనివాసరెడ్డి, సక్కుబాయమ్మ ఉన్నారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఘన స్వాగతం


మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న కేఎల్ఎన్ ప్రసాద్‌గౌడ్ తదితరులు

కోదాడరూరల్ : రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ హైదరాబాద్ నుంచి విజయవాడలోని కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు శుక్రవారం బయలుదేరి మార్గమధ్యలో కోదాడ సమీపంలోని కొమరబండ వైజంక్షన్ వద్ద కాసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆయనకు కౌండిన్య వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో సన్మానించారు. గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కేఎల్ఎన్‌ను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్, యరగాని పవన్, సతీష్, సోమపంగు గణేష్, లక్ష్మణ్, కాసాని శ్రీనివాసరావు, ఉయ్యాల వీరయ్య, వేలాద్రి, శ్రీనివాస్, యల్లయ్య, వెంకటేశ్వర్లు, సీతయ్య, బద్రి, సాలయ్య, పాపారావు తదితరులు ఉన్నారు.

పిటీషన్ ఉపసంహరించుకోవాలి

మఠంపల్లి : లంబాడీలకు పెంచిన 5 శాతం రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తూ ఆదివాసీలు సుప్రీంకోర్టులో వేసిన పిటీషన్‌ను ఉపసంహరించుకోవాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాలోతు నాగునాయక్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. లంబాడీలకు రిజర్వేషన్ పెంచేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన 33 జీఓను రద్దు చేయకుండా న్యాయం చేయాలన్నారు. నాయకులు మాలోతు రవీందర్ నాయక్, బానోతు పాండునాయక్, సైదానాయక్, శివనాయక్ ఉన్నారు.

సీసీ డ్రెయినేజీ ప్రారంభం

హుజూర్‌నగర్ : పట్టణంలోని 3వ వార్డులో గల చైతన్య, ఎన్జీఓస్ కాలనీలలో రూ.4 లక్షలతో నిర్మించిన సీసీ డ్రెయినేజీని కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంపీ ఉత్తమ్ సహకారంతో వార్డును అభివృద్ధి పథంలో ఉంచుతానని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జక్కుల వీరయ్య, నాయకులు మీరావలి, శ్రీనివాసరాజు, సత్యనారాయణరెడ్డి, గంజి శివ, నాగేశ్వరరావు, మల్లికార్జున్, సాయి, సైదా, అంజి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

మునగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992- 97వ విద్యా సంవత్సరంలో విద్యనభ్యసించిన విద్యార్థుల అపూర్వ సమ్మేళనం శుక్రవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తామంతా కలిసి చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు జెట్టి రామిరెడ్డి, కృష్ణమూర్తి, గుమ్మయ్య, దయానంద్, శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థులు గంధం రాము, పాశం పవన్‌కుమార్, పసుపులేటి వెంకటేశ్వర్లు, అనంతుల వెంకటరమణ, వారణాసి ఉదయభాస్కర్, నారగాని ఆంజనేయులు, జింగిలి గోపి, నాగేశ్వరరావు, రాంబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యువత క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి


హుజూర్‌నగర్‌రూరల్: లింగగిరిలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీ


హుజూర్‌నగర్ : క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ, నాయకులు

అనంతగిరి : యువత క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కత్రం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కత్రం శ్రీకాంత్‌రెడ్డి యువతలో చైతన్యం నింపేందుకు క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం కత్రం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సర కాలంగా నియోజకవర్గ వ్యాప్తంగా కత్రం చారిటబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీలు చుండూరి వెంకటేశ్వరరావు, చింతా కవితారాధారెడ్డి, కల్లూరి పద్మజా, కత్రం బాపూజీరెడ్డి, కత్రం జ్ఞానేందర్‌రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటప్పయ్య, మోజెస్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

హుజూర్‌నగర్ : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ఎస్ఐ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా నాయకుడు గెల్లి రవి అన్నారు. హుజూర్‌నగర్‌లోని దద్దనాల చెరువు భగత్ సింగ్ యూత్, విజయ్ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంబయ్య, నాయకులు ఎం.కిరణ్ కుమార్, ఎస్.ప్రదీప్‌గౌడ్, దుర్గా ప్రసాద్, కైఫ్, రవీంద్ర, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

హుజూర్‌నగర్‌రూరల్ : క్రీడలతో దేహదారుఢ్యం పెరగడంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లింగగిరి ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి గ్రామీణ పురుషుల కబడ్డీ పోటీలను సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మీతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంత యువకులలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయుటకు క్రీడలు దోహదపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ, చావా వీరభద్రరావు, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మునీర్, ఎస్ఎంసీ చైర్మన్ కమురుద్దీన్, పీఈటీ గఫార్, కడియాల రమేష్, సత్యనారాయణ, హుస్సేన్, భిక్షమాచారి, కాటయ్య, లక్ష్మయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

మట్టి రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు


మట్టి టిప్పర్లను అడ్డుకుంటున్న గ్రామస్తులు

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని రామిరెడ్డిపాలెం రోడ్డు మీదుగా మట్టి రవాణా చేస్తున్న టిప్పర్‌లను గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. అనంతగిరి మండల పరిధిలోని వెంకట్రాంపురం శివారు గుట్టల నుంచి రామిరెడ్డి పాలెం మీదుగా మట్టి టిప్పర్‌లు రాకపోకలు సాగిస్తున్నాయని తెలిపారు. టిప్పర్ల రాకపోకలతో రోడ్డు మొత్తం ధ్వంసం అవుతుందని, ఇళ్లు దుమ్ము ధూళితో నిండిపోతున్నాయని అన్నారు. టిప్పర్ డ్రైవర్లు అతివేగంతో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తున్నారని, అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమి నుంచి మట్టి తవ్వుతున్నారని ఆరోపించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తులతో వాగ్వాదానికి దిగారని తెలిపారు. దగ్గరుండి టిప్పర్‌లను అక్కడి నుంచి పంపించారని చెప్పారు. కాగా మట్టి టిప్పర్లు అడ్డుకున్న ఘటనపై డ్రైవర్ల ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

వైభవంగా గోదా రంగనాథుల కల్యాణం


కోదాడలో గోదా రంగనాథుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో ఉన్న శ్రీగుంటి రఘునాథస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ అనువంశిక ధర్మకర్త, చైర్మన్ గుడుగుంట్ల రంగయ్య ఆధ్వర్యంలో శ్రీ గోదా రంగనాథుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ధనుర్మాసంలో వైష్ణవ ఆలయాల్లో చేసే ప్రత్యేక పూజలు, తిరుప్పావై పఠనం, వేద పండితుల ఆశీర్వాదాలు సమాజాన్ని సన్మార్గంలో నడిపిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత, కౌన్సిలర్ కల్లూరి పద్మజ, నాయకులు పుల్లారెడ్డి, మధు, ఆలయ కమిటీ సభ్యులు వి.శ్రీనివాసరావు, మధు, లక్ష్మి, పాండు, పూజారులు పవన్‌కుమారాచార్యులు, రాఘవాచార్యులు, కృష్ణమాచార్యులు, దామోదరాచార్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ : ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో సహస్ర కుంకుమార్చనలను శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, మంజలి ఉత్సవం, సేవాకాలం, అలంకరణ, మంగళాశాసనం, ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి పల్లకీసేవ తరదిర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్ చార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు, రాయినిగూడెం గ్రామాలలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులను ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎ.వెంకటమ్మకు రూ.31 వేలు, ఎస్.పద్మకు రూ.24 వేలు, గుండు మంగమ్మకు రూ.40 వేల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.విజయసీతారాంరెడ్డి, ఎంపీటీసీ బాల్దూరు సందీప్, మాజీ సర్పంచ్ జి.గురవమ్మ, కాంగ్రెస్ నాయకులు జి.రామాంజి గౌడ్, ఎం.సీతారాంరెడ్డి, ఎం.యోహాన్, బి.కృష్ణప్రసాద్, ఎ.ప్రేమ్‌కుమార్, జి.రమ్య.అనీల్‌రెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని పదిమంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ 2.83 లక్షల విలువ గల చెక్కులను శుక్రవారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అమర్‌నాథ్ రెడ్డి, అమర్‌గౌడ్‌లు వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జె.శంబయ్య, వై.గురవయ్య, కేఎల్ఎన్ రావు, సీహెచ్.సౌజన్య, డి.మంగమ్మ, నాయకులు కిరణ్‌కుమార్, శరత్‌కుమార్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు వృథా

మోతె : మండలంలోని బుర్కచర్ల గ్రామంలో మిషన్ భగీరథ పైపు లీక్ అయింది. దీంతో నీరు వృథాగా వీధుల్లో పారి రోడ్డు ప్రమాదకరంగా మారింది. నెల రోజుల నుంచి గ్రామంలో మిషన్ భగీరథ పైపు లైన్ లీకై తాగు నీరు వృథాగా పోతున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

బియ్యం అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని 2వ వార్డులో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఎం.సీతరామమ్మకు జన చైతన్య ట్రస్ట్ వారు శుక్రవారం 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పి.వంశీ, పి.సాయి, పి.శివశంకర్, కె.ఉపేందర్, డి.రమేష్, శ్రీపతి, సాయి, కాశీ పాల్గొన్నారు.